లంచం అడిగితే ఫిర్యాదు చేయాలి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

వినాయక్‌నగర్, డిసెంబర్ 5: లంచం అడిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని నిజామాబాద్ ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ సూచించారు. అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో అవినీతిని నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ ఆధ్వర్యంలో 1064 టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని తెలిపారు. కోర్టు వద్ద ప్రారంభమైన ర్యాలీ తిలక్‌గార్డెన్ చౌరస్తా, బస్టాండ్, జవహర్ రోడ్డు మీదుగా నెహ్రూ పార్క్ చేరుకున్నది. అక్కడ మానవహారం ఏర్పాటుచేశారు. అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీలు కోటేశ్వరరావు, సాయికుమార్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, ఏసీపీ డీఎస్పీ శేఖర్‌గౌడ్, ట్రాఫిక్ సీఐ, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీపీ కార్యాలయంలో సెంట్రల్ ఫిర్యాదుల విభాగం

వినాయక్‌నగర్, డిసెంబర్ 5: కమిషనరేట్ పరిధిలోని పోలీసుస్టేషన్లలో సిబ్బంది, అధికారులు స్పందించకుంటే బాధితులు నేరుగా తమ ఆఫీసులో ఫిర్యాదు చేయొచ్చని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సెంట్రల్ ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బాధితులు 87126–59888 నంబర్‌కు ఫోన్‌చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఠాణాల్లో స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేయాలని, అక్కడ స్పందించకుంటే సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను సంప్రదించాలని తెలిపారు. అక్కడ కూడా స్పందించకుంటే ఏసీపీకి, స్పందన లేదంటే నేరుగా కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సెల్ నంబర్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని ఆమె సూచించారు.

చోరీ కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష

రుద్రూర్, డిసెంబర్ 5: చోరీ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ బోధన్ అడిషనల్ జడ్జి ఈ.సాయిశివ గురువారం తీర్పు వెల్లడించారు. రుద్రూర్‌కు చెందిన శశికళ ఇంట్లో 19జనవరి 2017లో చోరీ జరిగింది. మూడు తులాల బంగారు, పది తులాల వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు బోధన్‌కు చెందిన ఎరుకల్వర్ అశోక్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా జడ్జి నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధించారని పోలీసులు తెలిపారు. బాధితుల తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ రాణి వాదనలు వినిపించారు. ఎస్సై పి.సాయన్న, కోర్టు కానిస్టేబుల్ బి.గణపతి కేసుకు సంబంధించి సాక్షులను హాజరుపరిచారు.

జనాభా దామాషా ప్రకారం ఎస్సీలను వర్గీకరించాలి

మాట్లాడుతున్న జాగృతి సంఘం బాధ్యులు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 5: దామాషా ప్రకారం ఎస్సీలను వర్గీకరించాలని, రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని జాగృతి సంఘం కన్వీనర్ నాగేశ్వర్‌రావు తెలిపారు. నగరంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలకు రావాల్సిన పది శాతం రిజర్వేషన్లు జనాభా ప్రకారం కేటాయించాలని, మిగతా 30 శాతం ఉన్న జనాభాకు నాలుగు శాతం, ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వర్గీకరణ లేఖను విడుదల చేశారు. మాదిగ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రాజు మాట్లాడుతూ.. రిజర్వేషన్లపై పోరాటానికి మాల కులస్తులు మద్దతు తెలుపాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్ మాట్లాడుతూ.. రిజర్వేషన్లను అమలు చేస్తే మాదిగ కులస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. మరో సభ్యుడు పెద్దల రమేశ్ మాట్లాడుతూ.. 60 లక్షల పై చిలుకు ఉన్న మాదిగ జనాభాకు పది శాతం రిజర్వేషన్, 25 లక్షలపై జనాభా ఉన్న మాలలకు నాలుగు శాతం రిజర్వేషన్, ఐదు లక్షలు ఉన్న మిగతా దళిత ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఇది న్యాయబద్ధమైన విన్నపమన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ ప్రతినిధులు సంతోష్, భాగేంద్ర, రమేశ్, సాయినాథ్, రాజు, వినోద్, సురేశ్, గంగాధర్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సారంగాపూర్, డిసెంబర్ 5: విద్యార్థులు చదువుతోపాటు క్రీడాస్ఫూర్తిని పెంచుకోవాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. మండలంలోని తిర్మన్‌పల్లిలో రూ.పది లక్షలతో చేపట్టే జడ్పీ హైస్కూల్ ప్రహరీ, రూ.5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, రూ.4.30 లక్షలతో చేపట్టే సీసీ డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. జడ్పీహైస్కూల్‌లో ఆవరణలో నిర్వహించిన నెట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యేను గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు బాగారెడ్డి, కౌలాస్ మోహన్, జనార్దన్, కిరణ్‌కుమార్, గడ్డం రాణి, హెడ్మాస్టర్ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ పర్యటనకు హాజరైన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు గురువారం సాయంత్రం ఘనస్వాగతం పలికారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం వద్దకు చేరుకోగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, అదనపు డీసీపీ కోటేశ్వర్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్లతో సీఈవో స్థానిక సంస్థలపై చర్చించారు.

- కంఠేశ్వర్, డిసెంబర్ 5

స్వధార్ హోం పీడీపై యువతి ఫిర్యాదు

విచారణ అధికారిగా డీఎంహెచ్‌వో నియామకం

వినాయక్‌నగర్, డిసెంబర్ 5 : జిల్లాకేంద్రంలోని స్వధార్ హోం అధికారిణి (పీడీ) తనను ఇబ్బందులకు గురిచేస్తున్నదని స్వధార్ హోంలో ఉంటున్న ఓ యువతి గురువారం మీడియా ముందు వాపోయింది. నగరంలోని గౌతంనగర్‌లో ఉన్న స్వధార్ హోం గ్రేశక్తి సదన్‌లో ఉంటున్న తనను హోం సూపరింటెండెంట్ తరచూ వేధిస్తున్నదని, తన ఇంటికి పిలిపించుకొని బాడీమసాజ్‌తోపాటు ఇంటి పనులు అన్ని చేయించుకుంటున్నదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. దీంతో డీఎంహెచ్‌వోను విచారణ అధికారిగా నియమించారు. ఫిర్యాదు చేసినందుకు తమను స్వధార్ హోంలోని సౌందర్య, ఆదిత్య మేడం బెదిరించారని బాధితురాలు తెలిపింది.

సమస్యలు పరిష్కరించాలి

ధర్పల్లి, డిసెంబర్ 5: ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శనివారం ఆటోల బంద్‌ను నిర్వహించనున్నట్లు ట్రేడ్‌యూనియన్ ఆఫ్ సెంటర్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేశ్ తెలిపారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం ధర్పల్లిలో ఆవిష్కరించారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఆటో యూనియన్ల నాయకులు అహ్మద్, రమేశ్, చిన్నబాబు, లక్ష్మణ్, నరేశ్, జానీ, బాబూరావు పాల్గొన్నారు.

రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి

డిచ్‌పల్లి, డిసెంబర్ 5: తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ, ఎల్‌ఎల్‌బీ రీ వాల్యుయేషన్‌కు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఏపీఈ, పీసీహెచ్, ఐఎంబీఏ, ఎల్‌ఎల్‌బీ 1, 2, 3, 4వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫలితాల (నవంబర్/డిసెంబర్ 2024) అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. ఒక్కో పేపర్ కు రూ.500, రీ వాల్యుయేషన్ ఫామ్‌కు రూ.25 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్ www.telanganauniversity.ac.inను సంప్రదించాలని ఆమె సూచించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

రుద్రూర్, డిసెంబర్ 5: మండలంలోని అక్బర్‌నగర్ గ్రామంలో వారం రోజులుగా తాగు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో ప్రజలు మంగళ, బుధ వారాల్లో రోడ్డెక్కి నిరసన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి బోరు మోటరుకు మరమ్మతులు చేయించారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించింది. గురువారం నుంచి తాగునీరు సరఫరా కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

బోరు మోటరు కోసం వినతి

కంఠేశ్వర్, డిసెంబర్ 5: నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్‌మెంట్‌లో బోరు పనిచేయడం లేదని, దీంతో నీటి సమస్య ఏర్పడుతున్నదని కాలనీ వాసులు పేర్కొన్నారు. కొత్తగా మోటరు మంజూరు చేయాలని మున్సిపల్ ఈఈకి ఐద్వా జిలా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

సిరికొండ, డిసెంబర్ 5: సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు సిద్ధార్థ్, రేవంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య గురువారం తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 9 వరకు ఆర్మూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్స్ పోటీలో వారు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ నర్సయ్య జ్ఞాపిక‌ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ

విద్యార్థినులతో మాట్లాడుతున్న జ్యోత్స్న

ఇందల్వాయి, డిసెంబర్ 5: మండలంలోని తిర్మన్‌పల్లి కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నా శివారెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, వంటశాల, బియ్యం, పప్పులు, కూరగాయలు, వంట సామగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. డిసెంబర్ 7వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిస్థితులను పరిశీలించనున్నట్లు ఆమె తెలిపారు.

మున్సిపాలిటీ స్థాయిలో క్రీడా పోటీలు

కంఠేశ్వర్, డిసెంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్– 2024 పోటీలను మున్సిపాలిటీ స్థాయిలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు www.cmcup2024.telangana.gov.in వెబ్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9701177144, 9866770889, 7815957048 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

చందూర్‌లో వర్షం

చందూర్, డిసెంబర్ 5: చందూర్‌లో గురువారం ఉదయం నుంచి ఎండకాసింది. సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. చలికాలంలో వర్షం కురియడం ఇదే మొదటిసారి అని గ్రామస్తులు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

డిచ్‌పల్లి, డిసెంబర్ 5: మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో అయ్యప్ప సామూహిక పడిపూజా కార్యక్రమాన్ని అర్చకుడు శేషాంక్ శర్మ ఆధ్వర్యంలో మాలధారులు గురువారం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం 18మెట్లకు జ్యోతిని వెలిగించారు. భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు, మాలధారులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న మాలధారులు

గోశాల ప్రారంభం

డిచ్‌పల్లి, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని శ్రీకాశీ విశ్వనాథ ఆలయంలో గురువారం సాయంత్రం నూతన గోశాల ప్రారంభించారు. పురాణం మహేశ్వర శర్మ నేతృత్వంలో ఆలయ ప్రధానార్చకుడు రాజేంద్రశర్మ త్రిపాఠి, వేదపండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో గో ప్రవేశం, గో దానం, గో మహిమ ప్రవచనం నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు.

గోశాలను ప్రారంభిస్తున్న వేద పండితులు

ఎల్‌వోసీ అందజేత

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్5: పట్టణానికి చెందిన చిన్న భోజన్నకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.45వేల ఎల్‌వోసీ మంజూరైంది. దానిని బాధిత కుటుంబ సభ్యులకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి గురువారం అందజేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:Dhanrekala Sailu S/o Dhanrekala Isthari** on mortgage of the schedule referred plot property of Dhanrekala Sailu S/o Dhanrekala Isthari . The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF PROPERTY (I)

The Open Place of Collapsed House Bearing Municipal No.(13-65/15/A), Property Situated at: BHEEMGAL Village and Mandal, District: Nizamabad, Municipal: Bheemgal, Mandal Parishad: Bheemgal, District and Zilla Parishad: Nizamabad, Registration Dist: Nizamabad and Registration Sub District: Bheemgal.
:: UNDER SALE DEED AREA :**Admeasuring total Site Area:1199.97 Sq. Fts (or) 133.33 Sq. Yrds (or) 111.48 Sq.Mtrs. Bounded By:** North:Plot of others,South:30'-0" Wide Road,East:Open Plot of others,West:Open Plot of others

SCHEDULE OF PROPERTY (II)

The Open Place of Collapsed House Bearing Municipal No.(13-65/15/B), Property Situated at: BHEEMGAL Village and Mandal, District: Nizamabad, Municipal: Bheemgal, Mandal Parishad: Bheemgal, District and Zilla Parishad: Nizamabad, Registration Dist: Nizamabad and Registration Sub District: Bheemgal.
: UNDER SALE DEED AREA :**Admeasuring total Site Area: ➤ 1199.97 Sq. Fts (or) 133.33 Sq. Yrds (or) 111.48 Sq.Mtrs. Bounded By:** North:Plot of others ,South:30'-0"Wide Road,East:Open Plot of others,West:Open Plot of others.

SCHEDULE OF PROPERTY (III)

The Open Place of Collapsed House Bearing Municipal No. (13-65/15/C), Property Situated at: BHEEMGAL Village and Mandal, District: Nizamabad, Municipal: Bheemgal, Mandal Parishad: Bheemgal, District and Zilla Parishad: Nizamabad, Registration Dist: Nizamabad and Registration Sub District: Bheemgal.
:: UNDER SALE DEED AREA ::**Admeasuring total Site Area: 1199.87 Sq. Fts (or) 133.33 Sq. Yrds (or) 111.48 Sq.Mtrs. Bounded By:** North:Plot of others,South:30'-0" Wide Road,East:Plot of others,West:Plot of others

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

ఎమ్మెల్యేలను విడుదల చేయాలి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్5: పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పోల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన ఇందిరమ్మ పాలనలో ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రజాపాలన అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నీటిని క్లోరినేషన్ చేయాలి

ట్యాంకు పరిసరాలను పరిశీలిస్తున్న డీపీవో శివకృష్ణ

నవీపేట, డిసెంబర్5: క్లోరినేషన్ చేసిన స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శివకృష్ణ సంబంధిత కార్యదర్శిని ఆదేశించారు. అభంగపట్నం గ్రామంలో తాగునీటి ట్యాంకును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని ట్యాంకుల్లో నిత్యం నీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని సూచించారు. ట్యాంకు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి ప్రియాంక, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనాలు చేశారు. డీపీవో వెంట ఎంపీవో రామకృష్ణ తదితరులు ఉన్నారు.

పాఠశాలల సందర్శన

వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

బాల్కొండ, డిసెంబర్ 5: మండలంలోని పలు పాఠశాలలను విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌భాస్కర్ గురువారం సందర్శించారు. 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పునఃవ్యవస్థీకృతం చేసేందుకు కిసాన్‌నగర్‌లో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికను త్వరగా సమర్పించాలని ఎంఈవో రాజేశ్వర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఉచిత దుస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న సమగ్ర శిక్ష, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

మాక్లూర్, డిసెంబర్5: మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇల్లు, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటి పన్నులు వసూలు చేసేందుకు జీపీ కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతున్నారని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు

రెంజల్, డిసెంబర్ 5: మండలంలోని 25 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోబిన్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెంజల్ గ్రామానికి ఆరు, నీలాకు ఐదు, కళ్యాపూర్‌కు మూడు, సాటాపూర్‌కు మూడు, తాడ్‌బిలోలికి మూడు, బోర్గాం గ్రామానికి మూడు, దండిగుట్టకు ఒకటి, కందకుర్తికి ఒకటి మంజూరైనట్లు తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

చౌట్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంఈవో ఆంధ్రయ్య

మోర్తాడ్, డిసెంబర్ 5: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం, ఎంఈవో ఆంధ్రయ్య మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు గల పిల్లలకోసం భవిత పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, గంగాకిషన్, విశ్వనాథ్, మధుశేఖర్, కమల తదితరులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు ఆధికారులు గురువారం అవగాహన కల్పించారు. దివ్యాంగులకు భవిత సెంటర్ ద్వారా మంది భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్‌రావు, ఎంపీవో శివచరణ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బ్లడ్ డోనర్స్'కు సన్మానం

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్5: అంతర్జాతీయ వలంటీర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హ్యాండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ సభ్యులను గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ సన్మానించారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆఫీస్‌లో అంతర్జాతీయ వలంటీర్స్ దినోత్సవం నిర్వహించారు. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందిస్తూ వారి ప్రాణానికి హాని జరుగకుండా తాము చేస్తున్న కృషిని గుర్తించి సన్మానించడం సంతోషంగా ఉందని బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ సభ్యుడు ప్రశాంత్ తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

దుప్పట్లను అందజేస్తున్న సీఐ

బాల్కొండ, డిసెంబర్ 5: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి గురువారం దుప్పట్లు అందజేశారు. శీతాకాలంలో కార్మికులకు వెచ్చదనం కోసం దుప్పట్లు సమకూర్చిన లయన్స్‌క్లబ్ సభ్యులను సీఐ అభినందించారు. కిసాన్‌నగర్‌లోని పైపు కంపెనీ, బీడీ కంపెనీ, రైస్‌మిల్ కార్మికులతోపాటు ఇటుక బట్టీల కార్మికులకు దుప్పట్లు అందజేశారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు జ్ఞానసాగర్‌రెడ్డి, దినేశ్‌పటేల్, చాకు లింగం, పెండం జీవన్, వంశీరెడ్డి, వేణు, సాయికుమార్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

మోర్తాడ్, డిసెంబర్ 5: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని ఎంఈవో సమ్మిరెడ్డి సూచించారు. మోర్తాడ్‌లోని గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎఫ్‌ఎల్‌ఎన్ పనితీరును, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ప్రగతి, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం ట్యాంకులు శుభ్రం చేయాలి

ఎడపల్లి, డిసెంబర్ 5: ప్రతి రోజూ క్లోరినేషన్ చేయడంతోపాటు ప్రతి శుక్రవారం వాటర్ ట్యాంకులను శుభ్రపర్చుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రాజేందర్ జీపీ సిబ్బందికి సూచించారు. మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, మోటర్లను పరిశీలిచారు. వాటర్ ట్యాంకు చుట్టూ పిచ్చి మొక్కలు పెరగకుండా శుభ్రం చేయించాలని జీపీ కార్యదర్శికి సూచించారు.

ముగిసిన శిక్షణ శిబిరం

ముప్కాల్, డిసెంబర్ 5: కబడ్డీ జిల్లా బాలికల జట్టు ఎంపిక పోటీలు ముగిశాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎం.గోదావరి(క్యాప్టెన్) కె.సాయిదివ్య, ఆర్.స్నేహ, పి.పల్లవి, టి.మధుప్రియ, కె.స్నేహ, ఈ.వెన్నెల, టి.మధుప్రియ, పి.చరణ్య, పి.సహస్ర, పి.నికిత, డి.తేజస్విని ఎంపికయ్యారన్నారు. ఎంపిక పోటీల్లో 20 మంది క్రీడాకాణులు పాల్గొనగా వారిలో ప్రతిభ చూపిన 12 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా లయన్స్ క్లబ్ చైర్మన్ కేసీపీ సాగర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రాజ్‌కుమార్, ఊషూ క్రీడా జిల్లా అధ్యక్షుడు ఏలేటి గంగారెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 7 నుంచి 10 వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 71వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాలికల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో ఈ జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నునుగొండ అంజయ్య, టి.సాయన్న, గంగారాం, సంజీవ్ థామస్, మునీరుద్దీన్, గోపిరాము, రాములు తదితరుల పాల్గొన్నారు.

ఏర్గట్ల పాఠశాల విద్యార్థిని ఎంపిక

ఏర్గట్ల, డిసెంబర్ 5: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగత విద్యార్థిని నిఖిత ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం కృష్ణాచారి, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి తెలపారు. రాష్ట్ర స్థాయి 71వ మహిళల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థినిని హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I BODAS CHINNA NARSAIAH S/O NARSIMLU R/O H.no 4-2/2 Chittapur Balkonda,Nizamabad. I Have Changed My Name /Surname As **BODAS NARSAIAH.**
NTZ-338234

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ

ఏనుగు దయానంద్‌రెడ్డి అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలు

మోర్తాడ్, డిసెంబర్ 5: స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.50వేల విలువ చేసే 15 డ్యూయల్ డెస్క్ బెంచీలను గురువారం పారిశ్రామిక వేత్త, వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏనుగు దయానందరెడ్డి అందజేసినట్లు హెచ్‌ఎం ప్రభాకర్ గురువారం తెలిపారు. ఉపాధ్యాయులు అశోక్, రవీందర్, రవిరాజ్, శ్యామ్, రాజ్‌కుమార్, పద్మ, అనిత పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

రెంజల్, డిసెంబర్ 5: మండలం గుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న గురువారం తెలిపారు. నీలా వాగునుంచి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పేపర్‌మిల్ వైపు డంప్ చేసేందుకు తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేశామని అన్నారు. జరిమానా కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించామని ఎస్సై చెప్పారు.

రేపు 'చలో హైదరాబాద్'

ఆర్మూర్‌టౌన్,డిసెంబర్5: ఈనెల 7న నిర్వహించనున్న ఆటో, ట్యాక్సీ, వ్యాన్స్, క్యాబ్‌ల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు ఎల్లయ్య కోరారు. బంద్‌కు సంబంధించిన పోస్టర్లను గురువారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంఘ నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నిర్వహించనున్న ఆటో బంద్‌లో కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దుస్తుల పంపిణీ

వేల్పూర్, డిసెంబర్ 5: ప్రభుత్వం అందజేసిన దుస్తులను సాయిపేట్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్ గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ స్కూళ్లను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ గంగామణి పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవీపేట, డిసెంబర్ 5: మండలంలోని జన్నేపల్లిలో బుధవారం రాత్రి రమణారెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు రూ. 1.50లక్షల సొత్తును అపహరించుకొని పోయారు. బాధితుడి కథనం ప్రకారం.. రమణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం మనవరాలు పుట్టు వెంట్రుకలను తీసి మొక్కులు తీర్చుకునేందుకు తిరుపతికి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంటి మెయిన్ డోర్ తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాను ధ్వంసం చేశారు. రూ. 90 వేల నగదుతోపాటు ల్యాప్‌టాప్, 30 తులాల వెండి ఎత్తుకెళ్లారు. ఇంటి తాళాలు పగుల గొట్టి ఉండడం చూసిన మాజీ సర్పంచ్ సంజీవ్‌రావుతోపాటు స్థానికులు బాధితులకు సమాచారం అందించారు. స్థానికుల ఫోన్‌లో ఎస్సై వినయ్‌కి సమాచారం అందించగా క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలను సేకరించింది. ఈ విషయమై ఎసైని వివరణ కోరగా బాధితుడు రమణారావు తిరుపతి నుంచి వచ్చిన తర్వాత ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.